VICTORY

విక్టరీ

# సీతా చరిత్రము



# సీతా చరిత్రము

(వాల్మీకి రామాయణం ఆధారంగా సాగిన విశ్లేషణాత్మక రచన)

పండితరత్న

చావలి ఆంజనేయమూర్తి

విక్టరీ పబ్లిషర్స్

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,

విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

# సీతా చరిత్రము

**చావలి ఆంజనేయమూర్తి**
**2వ అంతస్తు సూర్య ఎన్‌క్లేవ్,**
**రామాలయం ఎదుట**
**విశాలాక్షి నగర్, విశాఖపట్నం - 43**
సెల్ : **94411 70455**

© Ln. **I. Ramakumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ - 2015

**వెల. రూ.**

***Also available at:***
**www.newshunt.com**
**www.kinige.com**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్ - ఆంధ్రప్రదేశ్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
ఫోన్ : **0866 - 2444156**

❖ ❖ ❖

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ-520 003.
ఫోన్ : **(0866) 2570192, 2570309**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్ - తెలంగాణ**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు-500027.
ఫోన్ : **(040) 65528228, 24653879**
(ఫాక్స్) **24745257,** సెల్ : **9346771314**

❖ ❖ ❖

**దుర్గా బుక్ డిస్ట్రిబ్యూటర్స్**
# 4-5-172, మొదటి అంతస్తు,
గోఖుల్ టవర్స్, గోఖుల్ చాట్ వెనుక,
హస్మత్‌గంజ్, కోటి,
హైదరాబాద్ - 500 095
ఫోన్ : **(040) 24752801, 64542801**

❖ ❖ ❖

**లలితా బుక్ డిపో**
15-1-515, షాపు నెం. 1/బి. షికా ఎన్‌క్లేవ్
సిద్ధంబర్ బజార్, హైదరాబాద్ - 500012
ఫోన్ : 040-66825776
సెల్. నెం. 9290061323

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపులలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచిలలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరి ముద్రణలో సరిచేయగలం. ఏ విషయమైన **ramakumarimmadisetty @yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 32987503888 విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

# విషయసూచిక


1. సీతమ్మ పుట్టుక - పెండ్లి కథ ........ 7

2. రామయ్యంటే ఎంత ప్రేమో!........ 17

3. పెనిమిటితో అడవికి ........ 29

4. అశోకవనంలో అన్నీ కష్టాలే ........ 39

5. జనాపవాదం - మళ్ళీ వనవాసం ........ 52

6. అమ్మ అవతార పరిసమాప్తి........ 60



సీతా స్వయంవరం

# ①

# సీతమ్మ పుట్టుక - పెండ్లి కథ

**సీ**తమ్మ అయోనిజ. జనకుడు యజ్ఞము చేయగోరి, భూమి దున్నుతుంటే, ఆ భూమి నుండి బయటకు వచ్చిన తల్లి సీతమ్మ.

***సీతాలాంగల పద్ధతి :*** నాగేటి చాలు వద్ద లభించుటచే ఆమెకు సీతయను పేరు పెట్టారు. భూమిలో నుండి వచ్చుటచే "భూపుత్రి" అయినది. మిథిలా నగరాధి పతియగు జనకమహారాజు పెంచుటచే మైథిలి, జానకి, అనుపేర్లు కలిగినవి.

ఈ విషయము అయోధ్యకాండ చివరలో సీత, స్వయముగా అనసూయాదేవికి వివరించినది ***"మిథిలాథిపతిర్వీరో జనకోనామ ధర్మవిత్".*** ఆ తల్లి సామాన్యుని ఇంట పెరుగుతుందా! మిథిలాథిపతియయిన జనకుడు ధర్మవేత్త. భూమిలోనుండి లభించి దుమ్ముతో కూడిన ఆ బాలికను, జనకుడు ఆశ్చర్యంతో చూస్తుంటే ***"అంతరిక్షేచవాగుక్తా ప్రతిమామానుషీకిల .... ధర్మేణ తనయాతవ"*** (రామా. అయో. 118 స 31 శ్లో.) అని ఆకాశవాణి తెలిపినది. ఓ రాజా! ఈమె మనుష్య బాలిక కాదు. ధర్మముచే ఈమె నీ కుమార్తెయే". ఆ మాటలకు పులకించాడు జనకుడు.

పిల్లలు లేని తనకు ఆ శిశువు మహాప్రసాదంగా భావించాడు. అక్కున చేర్చుకొని ఆదరించాడు. ఆడపిల్ల అని ఏవగించుకొనకుండా లక్ష్మీ స్వరూపంగా భావించి పెంచాడు. సాక్షాత్ విష్ణుస్వరూపమైన శ్రీరామునకు కన్యాదానం చేసి తరించాడు.

జనకుని అసలు పేరు సీరధ్వజుడు. సీతను పెంచిన తరువాత సీర ధ్వజునకు ఊర్మిళ జన్మించింది. వాని తమ్ముడు కుశధ్వజుడు. వాని కుమార్తెలు మాండవి, శ్రుతకీర్తి. వారి మూల పురుషుడు నిమి. వాని కుమారుడు మిథి. అతడే మిథిలా నగర నిర్మాత. నెహ్రూ, నహతాల వలె జనక శబ్దము గౌరవ వాచకము. వారి పూర్వీకుడగు దేవరాతునకు దేవతలు శివ ధనుస్సు నిచ్చారు. సీరధ్వజుడు (జనకుడు) సీతమ్మ తండ్రి కాగా తాతగారి

పేరు హ్రస్వరోముడు. ముత్తాత స్వర్ణరోముడు. ఈ ముగ్గురి పేర్లు వివాహ సమయంలో ప్రవరలో చెబుతారు. వారి గోత్రం గౌతమస గోత్రం. జనకుని పురోహితుని పేరు శతానందుడు. అతడు అహల్య కుమారుడు.

సీత గతజన్మలో“వేదవతి” అని వివరించే గాథ, రామాయణం ఉత్తరకాండ 17వ సర్గలో వుంది. ఇది కృతయుగంలో జరిగిన కథ. (సీత కథ త్రేతాయుగంలోనిది) వేదవతి కుశధ్వజుని కుమార్తె. పెరిగి పెద్దకాగా, దేవతలూ, గంధర్వులూ ఆమె సౌందర్య మునకు మెచ్చి వివాహమాడదలంచిరి. వారు ఆ విషయమును ఆమె తండ్రికి తెల్పిరి. కాని కుశధ్వజుడు తన కుమార్తెను శ్రీ మహావిష్ణువునకు ఇచ్చి వివాహము చేయదలచెను. అది తెలిసి దంభుడను రాక్షసుడు, కుపితుడై కుశధ్వజుని నిద్రించు సమయమున హత మార్చెను. తల్లియు అగ్నిలో దూకి మరణించెను. ఒంటరియైన వేదవతి శ్రీహరిని ధ్యానిస్తూ తపస్సు చేయుచుండగా రావణుడు ఆమె సౌందర్యమునకు ముగ్ధుడై చెరపట్టదలచి, తన అరచేతితో ఆమె కేశముల బంధించెను. వెంటనే వేదవతి అగ్నిని జ్వలింపజేసి రావణుడు చూస్తుండగానే అగ్నిలో తన శరీరమును దగ్ధము చేసుకొనెను. ఆ సందర్భమున ఆమె రావణునితో “తన పగదీర్చుకొనుటకై త్రేతాయుగమున ఒక ధర్మాత్మునకు తనయను అయ్యెదనని తన కారణముగనే రావణ సంహారము జరుగునని పల్కెను. ఆ వేదవతియే ఈ సీత.

*శ్లో॥ ఏషావేదవతీనామ పూర్వమాసీత్ కృతేయుగే ।*
*ఉత్పన్నా మైథిలకులే జనకస్య మహాత్మనః॥*

ఇక్కడ మనమొక విషయం గమనించాలి. కృతయుగంలో వేదవతిని పరాభవించిన రావణుడు త్రేతాయుగంలో సీతను అపహపరించాడంటే రావణుని వయస్సెంత? అతనికంటె ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు. జాంబవంతుడు కృతయుగంలో బ్రహ్మ దేవుడు ఆవులిస్తే వాని నోటి నుండి జన్మించి, అతడు త్రేతాయుగమున రామ రావణ యుద్ధమున పాల్గొనెను. ద్వాపరయుగమున శ్రీకృష్ణునితో ద్వంద్వ యుద్ధము చేసి తన కుమార్తెయగు జాంబవతిని కృష్ణునకిచ్చి వివాహము చేసెను. శ్రీకృష్ణుని అష్ట భార్యలలో జాంబవతి యొకతె. కొన్ని విషయాలు తర్కింప వీలుగానివి. ఊహకందనివి. ఋషులపై విశ్వాసము న్నచో నమ్మవలసినదే.

అందరు ఆడపిల్లల తండ్రులవలెనే జనక మహారాజు కూడా సీతాదేవి వివాహ విషయమై విచారంలో మునిగాడు.

*“పుత్రీతి జాతామహతీవ చింతా*
*కస్మై ప్రదేయేతి మహాన్ వితర్కః ।*

**దత్తా సుఖం ప్రాప్స్యతి వానవేతి**
**కన్యా పితృత్వంఖలు నామ, కష్టమ్ ॥**

ఆడుపిల్ల కలిగిన వెంటనే అంతులేని చింత, పిదప ఎవరికిచ్చి పెండ్లి చేయవలెనా? అను విచారము. ఆ తరువాత అత్తవారింట సుఖంగా వుంటుందా లేదా అనే విచారం. కాబట్టి ఆడు పిల్లల గన్న తల్లిదండ్రులకు ఎప్పుడూ విచారమే.

జనకుని ఇంట సంపదలకు లోటులేదు. కాని వివాహమునకు తగిన వయస్సు వచ్చిన జానకిని చూచి, సంపద కోల్పోయిన నిర్ధనునివలె చింతాక్రాంతుడైనాడు జనకుడు. ఇది తన తండ్రిని గూర్చి సీత పల్కినమాటే.

**శ్లో॥ పతి సంయోగ సులభం వయో దృష్ట్వాతుమే పితా ।**
**చింతామభ్యగ మద్దీనో విత్తనాశాదివాధనః ॥**

*(రామా. అయో. 118 స. 34 శ్లో)*

స్వయంవర విధానమున సీతకు వివాహము చేయ నిశ్చయించి, శివధనుస్సును ఎక్కుపెట్టిన పరాక్రమశాలికి తన కుమార్తెనిచ్చి వివాహము చేయుదునని జనకుడు ప్రకటించెను.

దేవగంధర్వకాంత లెందరినో వలచి, వలపించుకొన్న రావణుడు సీతకోసం పరి తపించాడంటే, ఆమె పాదాల వద్ద పదితలలుంచి నమస్కరించాడంటే సీత సౌందర్యం వర్ణనాతీతమని మనం గ్రహించాలి. సీతా కల్యాణ సందర్భంలో ***"సీతాం సురసుతోపమామ్"*** (సీత దేవకాంతతో సమానురాలు) అంటూ మాత్రమే వర్ణించిన వాల్మీకి అరణ్యకాండలో శూర్పణఖచే విస్తృతంగా వర్ణింపజేశాడు. "ఆమె విశాలాక్షి. పూర్ణేందు సదృశానన. సుకేశీ (మంచి జుట్టు గలది). ముక్కు, ఊరువులు సొగసైనవి. మేలిమి బంగారు వన్నె కలది. ఎర్రని నఖములు గలది. "రాజతే శ్రీరివాపరా"(మరియొక లక్ష్మీదేవివలె ప్రకాశించుచున్నది).

సుందర కాండలో హనుమ సీత రూపురేఖలనిలా వర్ణించాడు. ***"సీతాం పద్మ పలాశాక్షీం, మన్మధ స్యరతియథా".*** తామర రేకులవంటి కన్నులు కలది. రతీదేవి వంటి రూపము కలది. ఆమె పూర్ణచంద్రుని వంటి ముఖమూ చక్కని కనుబొమలూ కలది. నల్లనికురులు, దొండపండువంటి పెదవులు కలది. ఆమె శుచిస్మితా, (చిరునవ్వు గలది). సీతారాములది అనుకూల దాంపత్యమంటూ మురిసిపోతాడు హనుమ.

యజ్ఞము చేయుచున్న జనకుని సందర్శించుటకై విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో మిథిలా నగరమునకు వచ్చెను. జనక మహారాజు తన పురోహితుడగు శతానందునితో గూడి విశ్వామిత్రునకూ, రాజకుమారులకూ స్వాగతం పల్కెను. ఇక 12 రోజులలో యజ్ఞము పూర్తియగునని అంతవరకు వారిని మిథిలలో నుండగోరెను. తదుపరి జనకుడు

విశ్వామిత్రునితో శివధనుస్సును గూర్చి తెల్పి, అది ఎక్కు పెట్టిన వానికి తన కుమార్తెయైన సీతనిచ్చి వివాహము చేయదలచినట్లు తెల్పెను. విశ్వామిత్రుడు రామునితో "వత్స రామ! ధనుః పశ్య" (రామా! ఈ ధనుస్సును చూడము) అన్నాడు. గురువు ఆదేశం గ్రహించిన రాముడు ధనుస్సును పైకెత్తి వింటి నారిని సంధించగా అది పెద్ద శబ్దముతో విరిగెను. విశ్వామిత్రుడు, జనకుడు, రామలక్ష్మణులు తప్ప మిగిలినవారందరును, మూర్ఛిల్లిరి. సీతమ్మను రామునకీయదలంచినాడు జనకుడు. విశ్వామిత్రుని అనుమతితో దశరథునకు వర్తమానము పంపినట్లు బాలకాండమున గలదు.



కాని అసలు విషయమును సీతమ్మ అయోధ్యకాండ చివరలో అనసూయాదేవితో మాట్లాడు సందర్భమున బయటపెట్టినది. తన పెండ్లి కథ వివరిస్తూ "శివధనుర్భంగమైన తరువాత మా తండ్రి కన్యాదానము చేయుటకై జలపాత్రతో సిద్ధముకాగా శ్రీరాముడు తన తండ్రి అనుమతి లేకుండ నన్ను వివాహమాడనని" చెప్పినట్లు తెల్పెను.

దీనిచే శ్రీరామునకు తండ్రిపై గల గౌరవము తెలియుచున్నది. మా గురువుగారు ధనుస్సును చూడమన్నారు. పైకెత్తితే అది విరిగింది. సీతను పెళ్ళాడటం కోసం ధనుస్సును

విరువలేదు. కాబట్టి తండ్రి అంగీకరిస్తేగాని ముందడుగు వెయ్యనన్నాడు రామయ్య. అక్కడ దశరథుడు వసిష్ఠుడు, వామదేవుడు మొదలగు మంత్రులతో చర్చించి, జనకుని గూర్చి విచారించి వాని సంకల్పమునకు సమ్మతించెను. అందరును మిథిలకు ప్రయాణమైనారు.

ఇక్కడ దశరథుడొక చక్కనిమాట అంటాడు. "ప్రతిగ్రహో దాతృవశః". (దానమును స్వీకరించటం దాత నిర్ణయంపై ఆధారపడి వుంటుంది.) కన్యాదానం తీసుకొనేవానికంటె, చేసేవాడే అధికుడనే అంతర్గతభావం ఆ మాటలో ఇమిడి వుంది.

తన తమ్ముడగు కుశధ్వజుని పిలిపించినాడు జనకుడు. వాని కుమార్తెల పేర్లు మాండవి. శ్రుతకీర్తి. రామునకు సీతను, లక్ష్మణునకు ఊర్మిళను, భరతునకు మాండవిని, శత్రుఘ్ననకు శ్రుతకీర్తినిచ్చి వివాహము జరిపెదనని జనకుడు ముమ్మారు పల్కెను. ***"త్రిర్వదానీన సంశయ"*** ఏదైనా మూడు పర్యాయాలు చేయటం మన సంప్రదాయం, ఆచమనీయం 3 సార్లు చేస్తాము. మంగళసూత్రానికి 3 మార్లు ముడివేస్తాము. ఆనాడు మఖా నక్షత్రం, నాటికి మూడవ రోజైన ఉత్తరా ఫల్గునీ నక్షత్రంలో వివాహం జరపాలని పెద్దలు నిర్ణ యించారు. వివాహ సమయంలో "ప్రవర" చెప్పే సమయంలో తండ్రిపేరుతో బాటు తాత ముత్తాతల పేర్లు చదువుతారు. ఫలానా వారి మునిమనుమడు (స్త్రీ అయితే ముని మనుమరాలు) ఫలానా వారి మనుమడు, ఫలానా వారి కొడుకు అని గోత్రనామాలు చెబుతారు. కాని సీతాకల్యాణ సందర్భమున దశరథుడు జనకునకు తన పూర్వవంశజుల పూర్తి వివరాలను వసిష్ఠునిచే చెప్పించెను.

"బ్రహ్మకుమారుడు మరీచి. వానికి కాశ్యపుడు కాశ్యపునకు (సూర్యుడు) వివస్వంతుడు జన్మించెను. అతడే వారి వంశమునకు ఆది పురుషుడు. వివస్వంతుని కుమారుడు వైవస్వత మనువు. ఇతడు 14 మనువులలో ఏడవవాడు. ప్రస్తుతము వైవస్వత మన్వంతరము జరుగుతున్నది. వాని కొడుకు ఇక్ష్వాకువు. అతడే, అయోధ్యాపతి. వానికి కుక్షి–వికుక్షి–బాణుడు–అనరణ్యుడు–పృథువు–త్రిశంకువు–దుందుమారుడు– యవనా శ్వుడు జన్మించెను. యవనాశ్వుని కుమారుడు మాంధాత – సుసంధి – ధ్రువసంధి – భరతుడు – అసితుడు – జన్మించిరి. అసితుడు రాజ్యము కోల్పోవుట – వాని భార్య కాళింది పై విష ప్రయోగము జరుగగా చ్యవనుని వైద్యముచే ఆమె సగరుని కనెను. (గరమనగా విషము) వాని కుమారుడు అంశుమంతుడు దిలీపుడు – భగీరథుడు – (గంగను భూమి పైకి తెచ్చెను) కకుత్థ్సుడు – రఘువు – వాని కుమారుడు ప్రవృద్ధుడు – అతడే కల్మాష పాదుడు – శంఖనుడు –సుదర్శనుడు – అగ్నివర్ణుడు – శీఘ్రగుడు. మరువు – ప్రశుశ్రుకుడు – అంబరీషుడు (విష్ణు భక్తుడు) నహుషుడు – యయాతి – నాభాగుడు –

అజుడు. వాని కుమారుడే దశరథుడు. ఈ విధముగ 40వ తరము వారు రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు. వీరి తరువాత 58 తరాలు నడిచాయి. 58వ తరమువాడు సుమిత్రుడు. వానితో సూర్యవంశమంతరించినది. 27వ తరమువాడు బృహద్బలుడు మహా భారత యుద్ధంలో అభిమన్యునిచే వధింపబడెను. ***"ఇక్ష్వాకూణామయం వంశః సుమిత్రాంతో భవిష్యతి"*** అని భాగవత నవమస్కంధమున గలదు.(126 అధ్యా. 15వ శ్లో.)

ఇక జనకుని ప్రవర. వారి మూలపురుషుడు నిమి. వాని కుమారుడు మిథి. అతడే మిథిలా నగరమును నిర్మించెను. (అతడే మొదటి జనకుడు). వాని కుమారుడు ఉదావసుడు. నందివర్ధనుడు. సుకేతుడు. వాని కుమారుడు దేవరాతుడు. వీనికే దేవతలు శివధనుస్సు నిచ్చిరి. బృహద్రథుడు మహావీరుడు వాని కుమారుడు సుధృతి – ధృష్టకేతువు – హర్యశ్వుడు – మరువు – ప్రతిబంధకుడు. వాని కుమారుడు కీర్తిరథుడు – దేవమీఢుడు – విబుధుడు – మహీధ్రకుడు – కీర్తిరాతుడు – అతని పుత్రుడు మహారోముడు – స్వర్ణరోముడు – హ్రస్వరోముడు – హ్రస్వరోముని ఇరువురి కుమారులలో పెద్దవాడు జనకుడు (సీరధ్వజుడు). రెండవవాడు కుశధ్వజుడు. ఇట్లు వీరికి 23 తరములు గడిచినవి. అన్నదమ్ములిద్దరికీ ఆడపిల్లలే అగుటచే వీరితో వీరి వంశమంతరించినది.

పుత్రులు లేని జనకునకు సద్గతిలేదా? అని కొందరు ప్రశ్నించవచ్చును. కన్యా దానముచే మూడు లాభములు, ముగ్గురకు కల్గును. 1. కన్యాదాతకు బ్రహ్మ లోకము సిద్ధించుటకు ***(బ్రహ్మ లోక జిగీషయా)*** 2. వాని పితృదేవతలు తరించుటకు ***(ప్రదాస్యామి పితౄణాం తారణాయ వై)*** 3. వరునకు ధర్మకామార్థసిద్ధి కలుగుటకు ***(కన్యం సాలంకృతాం సాధ్వీం, ధర్మకామార్థ సిద్ధయే).***

కాబట్టి జనకునకు, జనకునివంటి కన్యాపితలకు కన్యాదానంచే ముక్తి లభిస్తుందనటంలో సందేహం లేదు. ఈనాడు మనం ఒక్క గోవును ప్రత్యక్షదానం చెయ్యటంగాని,దాని నిమిత్తం ఒక వత్సరగ్రాసం ఇవ్వటంగాని చేయలేకపోతున్నాం. తన సుతుల కల్యాణ సందర్భంగా దశరథుడు ఒక్కొక్క కుమారుని పేర లక్షగోవులను బ్రాహ్మణులకు దానము చేసెను.

*శ్లో॥ గవాంశత సహస్రాణి బ్రాహ్మణే భ్యో నరాధిపః*
*ఏకైకశో, దదౌరాజా, పుత్రానుద్దిశ్య ధర్మతః ॥*

*(రామా. బాల. 72 స. 22 శ్లో.)*

వాని పుత్రప్రేమ అట్టిది. పుత్రప్రేమ అంటే పుత్రునిపై ప్రేమ చూపటం కాదు. వాని అభివృద్ధి నిమిత్తం దానధర్మాలు చెయ్యాలి. అప్పుడే పుత్రునికి శ్రేయస్సు లభిస్తుంది. ఇదీ రామాయణం మనకిచ్చే సందేశం.

**శ్లో॥ *"ఇయం సీతామమ సుతా సహధర్మచరీ తవ"*** అంటూ కన్యాదానం చేశాడు జనకుడు. ఇయం సీతా అనే పదం ఎన్నో భావాలు స్ఫురింపజేస్తుందని వ్యాఖ్యానించారు పెద్దలు. జగదేక సౌందర్యవతియైన ఈ సీత నాకుమార్తె. నేనెలా ధర్మవేత్తనో అట్లే సీతయు ధర్మ స్వరూపిణి. ధర్మకార్యాలలో నీకు సహధర్మచారిణిగా నిలుస్తుందనేది మరొక అర్థం. కన్యాదానము సహజముగ తల్లిదండ్రులు చేయవలెను. తండ్రి లేనిచో తాత నాయనమ్మలు, వారు లేనిచో అన్నా వదినలు కన్యను దానమీయవలెను. వీరు ఎవ్వరూ లేనిచో తల్లి కన్యాదానము చేయవచ్చునని యాజ్ఞవల్క్య స్మృతి తెలుపుచున్నది.

***శ్లో॥ పితా, పితామహో, భ్రాతా, సకుల్యో జననీతథా !***
***కన్యా ప్రదః పూర్వనాశే, ప్రకృతి స్థః పరఃపరః ॥***

జనకుడు రామలక్ష్మణులకు సీతా ఊర్మిళలను కన్యాదానము చేయగా, కుశధ్వజుడు మాండవీ శ్రుత కీర్తులను భరత శత్రుఘ్నులకు కన్యాదానము చేసెను. ఈ విధముగ వారి పాణిగ్రహణ మహోత్సవములు జరిగినవి. వారి కల్యాణ మహోత్సవ సందర్భమున ఆకాశము నుండి పుష్పవృష్టి కురిసింది. దేవ దుఃదుభులు మ్రోగినవి. గంధర్వులు గానము చేయగా, అప్సరసలు నాట్యము చేసిరి. మూడు పర్యాయములు అగ్నికి ప్రదక్షిణము చేయటంతో వివాహ కార్యక్రమం పూర్తి అయినది.

వివాహ వేడుకలు పూర్తి అయిన వెంటనే విశ్వామిత్రుడు రామలక్ష్మణ భరత శత్రుఘ్నులను, సపత్నీకముగ నాశీర్వదించి దశరథ జనక మహారాజులను వీడ్కొని హిమవత్పర్వతమునకు వెళ్ళెను. ఎంతో ప్రేమతో రామలక్ష్మణుల లాలించి, విద్యల నేర్పి గురు స్థానమున నిల్చి, వివాహమైన వెంటనే వారిని ఎలా వదిలి వెళ్ళాడా అనిపిస్తుంది. సీతా కల్యాణ ఘట్టంతో రామావతారంలో ఒక అంకం పూర్తయింది. దానిలో తన పాత్ర చక్కగా నిర్వహించిన విశ్వామిత్రుడు అంకం పూర్తికాగానే తెరమరుగైనాడు. వ్యామోహం తనవారిపై ఎంతగా పెంచుకొంటామో, అవసరమైతే అంతగా త్రుంచుకోగల్గటం, జ్ఞాన వంతుల లక్షణం. రాజర్షియై పిదప బ్రహ్మర్షియైన విశ్వామిత్రుడు జ్ఞాని. తన శిష్య వాత్సల్యం సులువుగా త్రెంచుకోగలిగాడు. ఆ తరువాత రామాయణంలో మనకు విశ్వామిత్రుని పాత్ర కన్పించదు. తదుపరి ప్రవేశించిన పరశురాముడు కూడ గర్వభంగము చెంది శ్రీరాముని భగవత్ స్వరూపంగా గుర్తించి **"అక్షయం మధుహంతారం జానామిత్వాం సురేశ్వరమ్"** నమస్కరించి, మహేంద్రశైలమునకు వెళ్ళెను.

సీత ఎంత పతివ్రతా శిరోమణియైనను పతిభక్తి పరాయణురాలైనను, కొంతమంది సీత పేరు తమ పిల్లలకు పెట్టుటకు భయపడువారు కలరు. ఆమె ఎన్నో కష్టముల

ననుభవించినదని వారి భావన. వివాహమైన వెంటనే సీతారాములు వనవాసమునకు వెళ్ళవలసివచ్చినదని చాలామంది భావిస్తారు. అది యదార్థము కాదు. సీతారాములు వివాహానంతరము 12 సంవత్సరములు సుఖ భోగముల ననుభవించిరి. ఈ విషయము అరణ్యకాండలో సీత రావణునితో తెల్పినది.

***శ్లో॥ఉషిత్వా ద్వాదశ సమా ఇక్ష్వాకూణాం నివేశనే ॥*** *(అరణ్య, 47.స. 4శ్లో.)*

12 సంవత్సరములు మనుష్యులకు సహజమైన వివిధ భోగములననుభవించి 13వ సంవత్సరమున వనవాసమునకు వచ్చినట్లు తెల్పెను. సుందరకాండలో హనుమతో సంభాషించు సందర్భమున ఆ తల్లి ఇలా అన్నది.

***శ్లో॥ సమా ద్వాదశ తత్రాహం రాఘవస్య నివేశనే ।***
***భుంజానామానుషాన్ భోగాన్ సర్వకామ సమృద్ధినీ ॥*** *(సుందర.33స. శ్లో)*

శ్రీరాముని అంతఃపురమున 12 సంవత్సరములు భోగములనుభవించితినని తెల్పెను. వివాహ సమయమునకు రాముని వయస్సు 15 సంవత్సరములు. పిదప 12 సంవత్సరములు వారు భోగములనుభవించిరి. అనగా శ్రీరాముడు వనవాసమునకు వెళ్ళు సందర్భమున 27 సంవత్సరములు వాని వయస్సుగా భావించవచ్చును. అయితే వన వాసమునకు బయలుదేరనున్న రామునితో కౌసల్య "నా కష్టాలు తీరునని 17 సంవత్స రముల నుండి నిరీక్షించుచుంటి"నని ***"దశ సప్తచ వర్షాణి తవజాతస్య రాఘవ"*** (అయోధ్య.20స.45శ్లో) అని పల్కెను. 17 సంవత్సరాలనుండి సీత చెప్పినట్లు 12 సంవత్స రాలు మినహాయిస్తే 5 సం॥రాలకు రామకల్యాణం జరిగిందనుకోవాలా? దీనిపై వ్యాఖ్యా తలిలా వివరించారు" ఉపనయనము ద్విజన్మ అని, రామునకు 10 సం॥లకు ఉప నయనం కాగా ఆ తదుపరి 17 సం॥ల నుండి కౌసల్య కష్టాలు తీరునని ఎదురు చూచు చుండగా వనవాస సమయానికి రామునకు 27 సం॥ల వయస్సని నిశ్చయించ వచ్చును". కావున పెళ్ళయిన వెంటనే సీతమ్మ అడవుల పాలు కాలేదు. అది అపోహ మాత్రమే.

సీతారాములు తలంబ్రాలు పోసుకొన్నారో లేదో తెలియదు గాని, మన తెలుగునాట నాటి భద్రాద్రి నుండి నేటి ఒంటిమిట్ట రామాలయం వరకు ప్రతి రామాలయంలో ముత్యాలు కలిపి మరీ తలంబ్రాలు పోయించే ఆచారం వుంది. ఆ ఘట్టాన్ని వర్ణించే ఈ శ్లోకం తెలుగువారి శుభలేఖల్లో చిరస్థాయిగా నిలచింది.

***శ్లో॥ జానక్యాః కమలామలాంజలిపుటేయాః పద్మరాగాయితాః***
***న్యస్తా రాఘవ మస్తకేచ విలసత్కుంద ప్రసూనాయితాః॥***

***స్రస్తా శ్యామల కాయకాంతి కలితా యాః ఇంద్రనీలాయితాః***
***ముక్తాస్తాశ్శుభదాభవంతు భవతాం శ్రీరామ వైవాహికాః॥***

మంచి ముత్యాలు సీతమ్మ చేతిలో పద్మరాగాలవలె ప్రకాశించెను. రామయ్య తలపై పోయగానే, మొల్ల పుష్పముల వలెను, శరీరముపైకి జారుచుండగా నల్లని కాంతితో ఇంద్ర నీలమణులవలె ప్రకాశించినవట. అటువంటి ముత్యాలు మనందరికి శుభముల నిచ్చుగాక అని శ్లోకానికి భావం. పెండ్లిలో ఇదొక పెద్ద వేడుక.

"హరికథా పితామహుడు" శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు "సీతా కల్యాణం" హరికథలో పెళ్ళిఘట్టాన్ని ఈ సీస పద్యంలో మనోహరంగా వర్ణించారు.

*పరులకు గనరాని వెరవున నొండొరు*
*సొలపున గ్రేగంట జూచుకొంట*
*వంగిలేచుచు పరస్పరము లాఘవమున*
*దోసిళ్ళ దలంబ్రాలు పోసికొంట*
*లంకెవడిన చెంగులన్సప్తపది ద్రొక్కు*
*తడబాటున మిథము తగులుకొంట*
*మనసుల గల్పిన కనుల కన్యోన్యమున్*
*చల్వకప్రపుబుక్క జల్లుకొంట*

*బలు వసంతపు బిందెలో బరగు నుంగ*
*రంబు వెదకుచు గెంగేలు రాచుకొంట*
*మొలక నవ్వులు నవ్వుచు ముద్దుగొంట*
*నవ వధూవర చేష్టలందముల పంట*

ఈ పద్యం చదివిన ప్రతివారికీ వారి పెళ్ళి సంగతులు వెంటనే గుర్తుకు వస్తాయి. పరులకు కనబడకుండా క్రీగంట నొకరి నొకరు చూచుకొనుట, వంగిలేస్తూ దోసిళ్ళతో తలంబ్రాలు పోసికోవటం – (మిథము అంటే పరస్పరము) సప్తపది సందర్భంగా చెంగులు లంకె పడితే ఒకరినొకరు, పరస్పరం తగులుకోవటం – కర్పూరపు బుక్కాచల్లుకోవటం. వసంతపు బిందెలో ఉంగరాల వెదకటం – ఒకరి చేతినొకరు రాసుకోవటం – మొలక నవ్వులతో కూడిన నవ వధూవరుల చేష్టలు "అందాల పంట" అంటారు, ఆదిభట్లవారు. అంతేగాదు సీతకు రాముడు, రామునకు సీత తప్ప మరేమీ కనబడటం లేదంటారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Seetha+Charitramu**

* * *